విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, ఆగస్టు 2023

ప్రధాని మహిళ జాతికి క్షమాపణ చెప్పాలి...స్త్రీ లేకపోతే సమాజం లేదు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : మణిపూర్ సంఘటనపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం పై దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మణిపూర్ మారణ కాండపై బీజేపీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ సదస్సు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, మానవహక్కుల వేదిక సభ్యులు చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివ బాల, హ్యుమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ మీర్, అన్నపూర్ణ, సిపిఐ రైతు సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఏఐటియూసి రాజేష్ గౌడ్, ఐద్వా నాయకురాలు రామాంజునమ్మ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... మణిపూర్ సంఘటనపై రాష్ట్రంలో వైకాపా, టిడిపి, జనసేన నాయకులు మాట్లాడకపోవడం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి భయపడు తున్నట్లుగా తెలుస్తోందన్నారు. దేశ రాష్ట్రపతి ఒక దళిత మహిళ ఉండుకొని మణిపూర్ సంఘటనపై మాట్లాడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. ఇటు వంటి సంఘటన జరిగి నప్పుడు రాజకీయాల పార్టీలకు అతీతంగా ఉద్యమించాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. సీపీఐ జిల్లాకార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ...ఒకపక్క మణిపూర్ రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువతుండగా మరోపక్క అజాద్కా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళల సాధికారిక గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. స్త్రీ లేకపోతే సమాజం లేదన్న విషయాన్ని తెలిసి ఉండి కూడా మహిళల పట్ల జరుగుతున్న అగత్యాలపై రాష్ట్ర ప్రధానికి పశ్చాత్తాపం లేదన్నారు. మణిపూర్లోని అటవీ ప్రాంతంలో ఉన్న సంపదను అక్కడ నివసిస్తున కుగ్గిలను పార దోలడానికి రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. అటవీ సంప దనంతా కార్పొరేట్ వ్యవస్థకు కట్టపట్టడానికే కుట్ర పన్నుతున్నారన్నారు.హర్యానా రాష్ట్రంలో బుల్డోజర్ పాలన నడుస్తోందన్నారు. బీజేపీ పాలన గద్దె దింపేంతవరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇతర మహిళా నాయకురాలు మాట్లాడుతూ... దేశంలో మహిళలకు అర్ధరాత్రి కాదు పట్టపగలే భద్రత లేదన్నారు. రాతిలో ఉన్న అమ్మవారి విగ్రహాన్ని పూజిస్తాము కానీ సజీవంగా ఉన్న మహిళలపై దారుణాలు జరుగుతుంటే ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రతి మహిళ తనలోని ఉన్న నైపుణ్యాన్ని ఉపాధిగా చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సమస్య వచ్చినప్పుడు సమస్య పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు, పాల్గొన్నారు.

ఛలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహా సభలకు ఉద్యోగులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీఎన్జీవో ఉరవకొండ తాలూకా అధ్యక్షులు శ్రీరాములు, సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఉరవ కొండలో వారు విడుదల చేశారు. మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈనెల 21,22 తేదీలలో విజయ వాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న యని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటు న్నారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పింఛనర్ల సమస్య లను రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హామీ పొందేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రధానంగా సిపిఎస్ రద్దు, పెండింగ్ డీఎలు మంజూరు నూతన పేస్కేలు అమలు,ఒప్పంద ఉద్యోగుల క్రమ బద్ధీకరణ, జిపిఎస్ సరండర్ లీవ్, ఉద్యోగుల ఆరోగ్య కార్డులు అమలు తదితర సమస్యలపై చర్చిస్తామన్నారు.ఈ సమావేశంలో పలు డిమాండ్లపై తీర్మా నాలు చేయనున్నట్లు వెల్లడించారు. ఏపీ ఎన్జీవో తాలూకా కార్యదర్శి జగన్నాథ్, సంయుక్త కార్యదర్శి నాగభూషణం, ట్రెజరర్ శివయ్య, యూనియన్‌నాయకులు ఎస్టిఓ నాగేంద్రబాబు, నిమ్మల వెంకటేశులు, మోతిలాల్ నాయక్ పాల్గొన్నారు.

సాయుధ పోలీసు బలగాల పరేడ్ సాధన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : అనంతపురం పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 15వ తేదీన నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు సాయుధ పోలీసు బలగాలు సాధన చేస్తున్నాయి. స్థానిక పరేడ్ మైదానంలో కొనసాగుతోన్న పరేడ్ ప్రాక్టీస్ ను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు శుక్రవారం పర్యవేక్షించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఆర్ ఐ లు హరికృష్ణ, శివరాముడు, పలువురు ఆర్ ఎస్ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో అక్రమాలు జరగలేదు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకి సంబందించిన నిధులు రూ. 88.56లక్షల తమ వ్యక్తిగత ఖాతాలోకి జమ చేసుకున్న ట్లు అంబేద్కర్ సిటిజన్ ఫోరం అనే సంస్థకుకు చెందిన గంగాధర్ లోడి అనే వ్యక్తి తప్పుడు సమాచారాన్ని పత్రికలుకు ఇవ్వడం జరిగిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మీనుగా లలిత తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సర్పంచు, కార్యదర్శికి సంబంధించి జాయింట్ అకౌంట్ 35069855200 నెంబరు ఉందని ఈ అకౌంట్ నెంబర్ పైనే లావాదేవీలు జరుగుతాయని అయితే గంగాధర్‌లోడీ అనే వ్యక్తి ఇది తన వ్యక్తిగత ఖాతా నంబర్ అని తప్పుడు సమాచారాన్ని పత్రికల వారికి ఇవ్వడం జరిగిందన్నారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైనప్పటినుంచి పూర్తిస్థాయి నిబంధనలు కనుగుణంగానే బిల్లులు చెల్లింపులు పనులకు సంబంధించిన తీర్మానాలు జరుగుతున్నా యన్నారు. సాధారణ నిధులు జాయింట్ అకౌంట్లో జమ చేస్తారని దీని ద్వారానే చెల్లింపులు జరుగుతాయి అన్నారు. తమపై అవాస్తవమైన ఆరోపణలు చేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా కూడా వేయనున్నట్లు ఆమె తెలిపారు. ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు సంబంధించి అలాగే బిల్లులు చెల్లింపులు తదితర అనేక అంశాలు నిబంధనలకు లోబడే జరుగుతున్నాయని దీనిపై తాము ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామని ఆమె తెలిపారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ చాంద్ బాష కుమార్తె ముస్కాన్ కు డిఎస్పి గంగయ్య చేతుల మీదుగా బ్యాట్మెంటన్ కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువు నభ్యసిస్తూ క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఇటీవలే జరిగిన బ్యాట్మింటన్ యు-11 కేటగిరి పోటీలలో హెడ్ కానిస్టేబుల్ చాంద్‌బాషా కుమార్తె ముస్కాన్ జిల్లా స్థాయిలో విన్నర్ అయిందన్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడంతో ఆ చిన్నారిని ప్రోత్సహించడానికి తాడపత్రి సబ్-డివిజన్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, కలసి చిరుకానుకగా ఆ చిన్నారికి షటిల్‌రాకెట్,బ్యాట్మింటన్ షూస్ అందజేశారు.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాదించాలని ఆశీర్వదించినారు.

పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అమలు చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలోని ప్రసన్నాయపల్లి గ్రామపంచాయతీలో ఎంఎస్ఎఫ్ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న వినయ్ కుమార్ ప్రభుత్వ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన అమలు చేయాలని కలెక్టర్ ఎం.గౌతమికి ప్రసన్నాయపల్లి గ్రామ ప్రజలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన యుగంలో కూడా కొన్ని దశాబ్దాలుగా 6నుంచి 10వ తరగతి వరకు తెలుగు మీడియం ద్వారా విద్యా బోధన జరుగుతోందన్నారు. అయితే మారిన కాల పరిస్థితి ప్రస్తుత కాలంలో ఇంగ్లీష్ మీడియం చదవకపోతే పిల్లలకు భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. ఈ పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ పెట్టి ఇంగ్లీష్ మీడియంకు మార్చాలన్నారు. దీంతో ఈ గ్రామపంచాయతీ విద్యార్థులకే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారికి కూడా ఇంగ్లీష్ మీడియం చదువుకునే అవకాశం ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. భూమిరెడ్డి మహానందరెడ్డి, వి.భాస్కర్, గంధం ప్రకాష్, డేనియల్,సురేశ్,మధు,శివ,సుంకిరెడ్డి,రాజారెడ్డి,నాగశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : మండలంలోని కొడిమి జగనన్న కాలనీ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూన్నెళ్లలో నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. 11కెవి, 33 కెవి విద్యుత్ లైన్ల అనుసంధానం చేయడం వల్ల కొడిమి, రాచానపల్లి, నరసనాయనికుంట, ఎ.నాగిరెడ్డిపల్లి, ఎ.నారాయణపురం గ్రామాల్లో రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా అవుతుందన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణమయ్యే 6,500 ఇళ్లకు విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ఈ సబ్‌స్టేషన్ చాలా ఉపయోగపడుతుందన్నారు. ఉప్పరపల్లి, కుంటిమద్ది, మేడాపురంలోనూ సబ్‌స్టేషన్లు నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. తోపుదుర్తి, గౌరిదిండ్లలో సైతం సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని...త్వరలోనే అనుమతులు వస్తాయన్నారు. నియోజకవర్గంలో 20,351 మందికి హెచ్‌వీడీఎస్ కింద అగ్రికల్చర్ సర్వీస్‌లు ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకూ 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాగునీటి పథకాలు, పంచాయతీలకు, ప్రజల అవసరాలకు విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

దాడి ఘటనలో ఎంతటి వారైనా అరెస్టు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పై వైసీపీ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్ తన అనుచరులతో దాడిచేయడాన్ని సీపీఐ తీవ్ర ంగా ఖండిస్తోందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం జాఫర్ సహా ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, కార్య వర్గ సభ్యులు శ్రీరాములు, సంతోష్‌కుమార్,రాజేష్ గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి,ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి తో కలసి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్ కు వినతి పత్రం అందజేశారు. జాఫర్ మాట్లాడుతూ అక్రమ మద్యం విక్రయిస్తున్న కార్పొరేటర్‌ను సెబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అతని కోసం మరో కార్పొరేటర్ సాకే చంద్ర శేఖర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి హల్చల్ చేయడం హేయమైన చర్య అని అన్నారు.ప్రజలు ఓట్లేస్తే ప్రజా ప్రతినిధులుగా గుర్తింపు పొందిన వారు ప్రజలకు జవాబుదారీగా వుండాలని, అలాకాకుండా పోలీస్ స్టేషన్ పై దాడికిదిగడం ఎంతవరకు సమంజసమని విచారం వ్యక్తంచేశారు. కార్పొరేటర్ సాకే చంద్ర శేఖర్ పోలీస్ స్టేషన్లో వీరంగం సృష్టించి ఎస్సై కుర్చీ లో కూర్చునేందుకు ప్రయత్నించడమే కాకుండా అడ్డొచ్చిన మహిళా కానిస్టేబుల్ సహా మరో కానిస్టేబుల్ ను అమ్మనా బూతులు మాట్లాడటం క్షమించ రాని నేరమని అసహనం వ్యక్తం చేశారు. నగరంలో తమ పార్టీ కార్పొరేటర్ చంద్ర శేఖర్‌ను ఆపార్టీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అదుపులో ఉంచుకోవాలని హితవు పలికారు. అక్రమ మద్యం విక్రయిస్తున్న వారు ఎంతటి వారైనా వారిని అరెస్టు చేసే విధులు సెబ్ పోలీసుల కున్నాయని అలాంటి వారిని అడ్డుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పోలీస్ స్టేషన్లపై దాడులకు పాల్పడి సిబ్బందిని బండబూతులు మాట్లాడిన వైసీపీ కార్పొరేటర్‌ను నాన్ బెయిలబుల్ కేసులతో శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో తనపై దాడి చేశారని ఓ మహిళా కానిస్టేబుల్ కేసు పెడితే అధికార పార్టీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తన అనుచరున్ని కాపాడుకునేందుకు ఆమె పై ఒత్తిళ్ళు తీసుకు రావడం దుర్మార్గమని ఘాటుగా విమర్శించారు. ప్రజా స్వామ్య ఉల్లంఘన జరిగినప్పుడు సీపీఐ ముందుండి మాట్లాడుతుందని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా అడ్డుకుని తీరుతామని జాఫర్ తేల్చి చెప్పారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఘటన వెనుక ఎవరున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తన అనుచరగణాన్ని అదుపులో ఉంచుకోవాలని సూచించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రామంజినేయులు,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, నాయకులు మున్నా, రజాక్,ధనుంజయ, దుర్గ, శ్రీనివాస్, కృష్ణుడు, జానకి, కుర్షిద పాల్గొన్నారు.

చంద్రబాబుపై జరిగిన సంఘటనపై తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-గుంతకల్లు : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన గొడవలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పై వైసిపి ప్రభుత్వం మరియు పోలీసులు కలిసి అక్రమ ంగా 307కేసు బనాయించడం దుర్మార్గం అన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ అదికారి జగదీష్,8వ వార్డ్ ఇంచార్జ్ కోడి శీన,17వ ఇంచార్జ్ టి.ఎం.మునయ్య, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షులు అశోక్, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చంద్ బాషా పాల్గొన్నారు.

వృక్ష సంపదను కాపాడుదాం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : వృక్ష సంపదను కాపాడుకుందాం అనంతను ప్రకృతి స్వభావానికి నిలయంగా నిలుద్దామని రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ పేర్కొన్నారు. శుక్రవారం అనంత పురం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ డాక్టర్ జి.మమత సహకారంతో అజాదీకా అమృత మహోత్సవలో భాగంగా మూడవ రోజైన అమరావతి హాస్టల్ ఆవరణంలో మొక్కలను రిజిస్ట్రార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ నాటారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. కరువును నిర్మూలనకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని అన్నారు. విశ్వవిద్యాలయాన్ని "గ్రీన్ క్యాంపస్'గా మార్చడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక చెట్టును పెంచాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య అరుణ కాంతి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా విష్ణు వర్ధన్, డా.యం. అంకారావు, డా.చంద్రమోహన్ రెడ్డి, డా యం. రామ శేఖర రెడ్డి, కె.యఫ్.భారతి,అజిత,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ పద్ధతి,మీ అవినీతి, ప్రవర్తన మార్చుకొండి

విశాలాంధ్ర-గుంతకల్లు : మీరు ఉరి వేసుకోవాల్సినంత పని లేదు,మీ పద్ధతి,మీ అవినీతి, ప్రవర్తన మార్చుకుంటే చాలు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ మీరు ఉరి వేసుకోవాల్సినంత పని లేదు,మీ పద్ధతి,మీ అవినీతి, ప్రవర్తన మార్చుకుంటే చాలు, వాస్తవాలు అంగీకరించండి పేదలతో బంకుల కోసం డబ్బులు అడిగి నట్లు, తీసుకున్నట్లు మాతో వీడియో క్లిప్పింగులు ఉన్నాయని అన్నారు. ఈ బంకు ల ఏర్పాట్లలో మున్సిపల్ అధికారుల ప్రమేయం గాని, పాలకవర్గం ప్రమేయం గాని లేదని బుకా ఇస్తూనే, మీ ప్రెస్ మీట్‌లో మీరే అంగీకరించినారని తెలిపారు. దీనికంత ప్లాన్ ఇచ్చిన వాళ్లు మేమే అని ప్రెస్మీట్లో చెప్పారన్నారు. ట్రావెల్స్ బంగ్లా దగ్గర 60 అడుగుల వెడల్పు రోడ్డు మాత్రమే ఉందని చెప్పుకొచ్చారు. అయితే రోడ్డు వెడల్పు చేస్తామని ఉన్నటువంటి పాత బంకులను ఎందుకు తొలగిం చారు.? 32 అడుగుల రోడ్డు మున్సిపాలిటీకి సంబంధం లేదని చెప్పినప్పుడు ఆ స్థలంలో మున్సిపాలిటీ ప్రజల సొమ్ము ఖర్చు పెట్టి రోడ్డు ఎందుకు వేశారు? మున్సిపాలిటీకి సంబంధం లేని స్థలాల్లో కూడా వేసుకున్న బంకులు ఏ విధంగా తొలగించారు? ఎవరు మీకు అధికారం ఇచ్చారు.? పేద ప్రజల ఉపాధి చూపు తాము అనేవారు వారితో ఎందుకు ఖరీదైన బంకులకు ఖర్చు పెట్టిస్తున్నారు.? చిన్న బంకులకు 60,000, పెద్ద బంకులకు 80 వేలు, మరలా గ్రాండ్ ఓపెనింగ్ ఖర్చులకు గాను ఒక్కొక్కరు 20000 ఇవ్వాలని మీరు డిమాండ్ చేసినది వాస్తవం కాదా? కౌన్సిలర్ తప్పు చేస్తున్నప్పుడు పాలకవర్గ పెద్దలుగా మందలించాల్సింది పోయి, ఆ కార్యక్రమంలో మీరు భాగస్వాములు కావడం విచారకరం. ఇంటి నిర్మాణం చేసుకుంటున్నప్పుడు చిన్న డివియేషన్ జరిగిన నానా హంగామా చేసి ప్రజలను వేధించి మామూలు దండుకొనే టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డు ఆక్రమణలను తొలగించి రోడ్డు ఏర్పాటును విస్తరించే దానికి ఏ రోజైనా ప్రయ త్నం చేశారా? అధికారం మదంతో చిరు వ్యాపారులను బెదిరించి ,భయపెట్టి, విలేకరులకు అబద్ధాలు చెప్పేయడం, మీ తప్పులు కప్పిపుచ్చుకోవడం సరైనది కాదన్నారు.ఒక్కసారి ఈ ట్రావెలర్ బంగ్లా దగ్గర బంకులు విషయమై ఊర్లోని ప్రజలు, మరియు మీ వైయస్సార్ పార్టీలోని చాలామంది కార్యకర్తలు ఏ విధంగా అసహ్యించుకుంటున్నారో ఒకసారి వెనుతిరిగి చూసుకోవాలని మనవి చేశారు. అబద్ధం చెప్పడం అధికారులకు అలవాటే అన్నారు. 1990లో మా పార్టీకి సంబంధించిన ఎస్ఎండి గౌస్ బావ చిన్న బంకు వేసుకుని సైకిల్ షాపు పెట్టుకుని జీవించే వాడు ఈ విషయాన్ని ప్రజలకు అపోహలు కల్పిస్తున్నారు.మీ విధానాన్ని మార్చుకోవాలని సూచిస్తున్నామన్నారు.ప్రజలు వైసీపీలో చాలా మంది కార్యకర్తలు గతంలో బంకుల విషయంలో ఏ విధంగా అసహించుకు న్నారో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోండని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి మహేష్ ,సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర ఎగువ కాలువకు గండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : అనంతపురం జిల్లా తాగు సాగునీటి వరప్రదాయనిగా ఉన్న హెచ్ ఎల్ సి కాలువ పట్ల రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తరచూ గండ్లు పడటం మామూలుగా మారింది. చిత్త శుద్ధి పాలకులు బాధ్యత లేని అధికారులు ఉండడం హెచ్ఎల్సి ఆయకట్టు రైతులకు శాపంగా మారుతుంది. బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు వద్ద తుంగభద్ర ఎగువ కాల్వకు శుక్రవారం అర్ధరాత్రి దాటక గండి పడింది. ఆంధ్ర సరిహద్దులోని హెచ్ ఎల్సీ ప్రధాన కాల్వ 113వ కి.మీ. బాయిల వంక వద్ద కుడి వైపున గండి పడడంతో హెచ్ఎల్సీ నుంచి తుంగభద్ర జలాలు బయటకు వృధాగా వెళ్ళిపోతున్నాయి. ఇంత ప్రమాదం జరిగిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు దీనిపై ఆరా తీయకపోవడం గమనార్హం హెచ్ఎల్సి అధికారులుకు స్థానిక ప్రజలు, రైతులు ఇచ్చిన సమాచారం మేరకు యుద్ధ ప్రాతిపదికన లస్కర్లతోపాటు జెసిబిలతో గండి పూడ్చే ప్రయత్నం హెచ్ఎల్సీ అధికారులు నిమగ్నమయ్యారు. కనేకల్ హెచ్ ఎల్ సి సబ్ డివిజన్ డి ఈ మద్దిలేటి, జేఈలు గోపాల్ నాయక్,అల్తాఫ్ హెచ్ ఎల్ సి గండి పడిన ప్రాంతాన్ని సందర్శించి సరిహద్దులో 1800క్యూసెక్కుల నుంచి 1400కు తగ్గించి. పనులను ముమ్మరం చేశారు. హెచ్ ఎల్ సి గండిపడిన ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని డి ఈ మద్దిలేటి తెలిపారు. హెచ్ ఎల్ సి కాలువ 158 వ కిలోమీటర్ లింక్ ఛానల్ వరకు రూ. 600 కోట్లతో ఆధునీకరణ పనుల కోసం రి ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో ఆధునీకరణ పనులు అభ్యంతరం ఆగిపోయాయి. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్సీకి నీరు విడుదల కాకముందే హెచ్ ఎల్ సి కాలువ దుస్థితిపై పలు కథనాలు ప్రచురించిన విషయం విధేతమే. కానీ ప్రభుత్వం నుంచి అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో హెచ్ఎల్సీ కాలువ గట్లు, యూటీలు, కల్వర్టులు బలహీనమయ్యాయి. గతంలో హెచ్ఎల్సీకి 400కోట్లతో చేపట్టిన ఆధునీకరణ పనులు పూర్తి కాకపోవడంతో కాలువ గట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. హెచ్ ఎల్ సి కాలువకు గండి పడటంతో ఆయకట్టు రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ తాత్కాలిక మరమ్మతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దులో హెచ్ఎల్సీకి 2500 క్యూసెక్కులు నీరు తీసుకొనే కెపాసిటీ ఉన్నప్పటికీ కాలువ గట్ల బలహీనత వల్ల 1800 క్యూసెక్కులకే గండి పడే పరిస్థితి దాపురించింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కాలువ గట్లకు ఎలుకలు రంధ్రాలు చేయటంతో హెచ్ఎల్సీకి గండి పడుతోంది. నీరు రాకముందే కాలువ గట్లకు మర్మత్తులు చేసి ఉంటే ఇలాంటి గండ్లు పరిస్థితి ఎదురయ్యేది కాదని రైతులు అన్నరు. యుద్ధప్రాతిపదికన గండ్లను పూడ్చి ఆయికట్టకు నీరు విడుదల చేయాలని కోరారు.

అగాపే అనాధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని కమల పాడు రోడ్‌లో ఉన్న ఆగాపే వృద్ధాశ్రమంలో ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ భార్య కాసా సుశీలమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదానం నిర్వహించినట్లు ఆగాపే ట్రస్ట్ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ కుటుంబ సభ్యులు ప్రశాంత్, ఉషారాణి, జస్విన్, జ్యోతి, రాఘవ, రాదిత్య, రాపేక్ష తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-శెట్టూరు : మండల పరిధిలోని వివిధ పాఠశాలలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ఉపాధ్యాయ సమస్యలు మరియు పాఠశాలలో ఉన్న పరిష్కారం కోసం ఏపీటీఎఫ్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు.ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యలు పరిష్కా మార్గం కూడా ఏర్పాటు చేస్తామని వారు సూచించారు అదేవిధంగా ఇటీవల బదిలీలు వచ్చిన ఉపాధ్యాయులకు కొత్తపాఠశాలల్లో, చేరి ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులకు2నెలలుగడిచి నప్ప టికీ ఇంత వరకు జీతాలు చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి ఆశనిపాతంగా తయారైన జీవో 117 ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం కోరారు మొదటి రోజు సభ్యత నమోదు కార్యక్రమం భాగంగా 110 మంది ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ సభ్యత్వం తీసుకున్నారని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి మురళి డిమాండ్ చేశారు. ఈరన్న, భషీర్, అగ్రహారం శ్రీనివాసులు,మల్లికార్జున,శివప్ప,చంద్ర పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాలి

విశాలాంధ్ర-రాప్తాడు : నేటి సమాజంలో భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ సూర్యకుమారి పిలుపునిచ్చారు.అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని ప్రసన్నాయపల్లి గ్రామంలోని వినయ్ కుమార్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. గౌతమితోపాటు కమిషనర్ హాజరయ్యారు. ముందుగా నా భూమి నా దేశం శిలాఫలకం ఆవిష్కరించి, రెయిన్ వాటర్ రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. కమిషనర్ సూర్యకుమారి మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని విద్యార్థులు ప్రతిరోజు గమనిస్తే మీరు నిత్యం ఏం చేయాలో అవగతమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి సంరక్షించాలన్నారు.తల్లి,తండ్రి గురువు, దైవం అనే నడివడిక ఉండాలన్నారు. తోటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు సాయ పడాలన్నారు. విదేశాల్లో చదివినా పుట్టిన భూమికి సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ పాఠశాలలో చదివిన చాలా మంది ఆర్మీ జవాన్లుగా పని చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ యం. గౌతమి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ వరకు పంచాయతీలోనూ త్రివర్ణ పతాకాలను ఎగురవేస్తూ, స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరిస్తూ, ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటామన్నారు.ప్రతి పంచాయతీలో 75 పైగా మొక్కలు నాటుతున్నామని,వీరులకు వందనం చేస్తూ, ఆగస్టు 15వతేదీన జాతీయ పతాకాన్ని ఎగరవేస్తామన్నారు. ప్రతి పౌరుడు దేశం పట్ల గౌరవాన్ని,దేశభక్తిని చాటి చెప్పాలన్నారు.ప్రసన్నాయపల్లి గ్రామం లో జన్మించి సైన్యంలో ఆర్మీ జవాన్లుగా పనిచేసి రిటైర్డ్ అయిన మధు సూదనరావు, వెంకటేష్ ప్రసాద్, సుంకిరెడ్డి, వి.భాస్కర్, పి.సురేష్, నల్ల పరెడ్డి,ఆర్ఎస్ మదార్,ఎ.మధుసూదన్,రాజారెడ్డి,అనురాధ,ప్రభావతమ్మ,అబ్దుల్ సత్తార్, అరిఫ్ హుస్సేన్, గిరీష్ కుమార్, వారి కుటుంబ సభ్యులను మెమెంటో అందించి శాలువాకప్పి సత్కరించారు.ఉపాధి హామీ పథకం జేసీ శివప్రసాద్, హార్టికల్చర్ జేసీ అశోక్ కుమార్, హార్టి కల్చర్ డిప్యూటీ కమిషనర్ భవాని, ఆర్డీఓ మధుసూదన్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పి సిఈఓ భాస్కర్ రెడ్డి, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, డీపీఓ ప్రభాకర్ రావు, డిప్యూటీ సిఈఓ శ్రీనివాసులు,డ్వామాఏపిడిఆయేషా,ఎంపీడీఓ సాల్మన్, తహశీల్దార్ లక్ష్మీనరసింహ, ఏపీఓ సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, కల్పన, ఉపాధి పథకం సూపరి ంటెండెంట్ శైలజ, ప్లాంటేషన్ మేనేజర్ సునీల్ కుమార్, సూపర్వైజర్ లక్ష్మీనారాయణ,టెక్నికల్‌అసిస్టెంట్లు ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-శింగనమల : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుపైనమరికొంత మంది తెలుగు దేశం పార్టీ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తి వేయాలని, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని వాటిని ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా అంగళ్ళు, పుంగనూరులో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతోందని, ఈసంఘటన జరిగిన 5 రోజుల తరువాత పోలీసులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు ముఖ్య నాయకులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టకుండా అడ్డుకోవడం, వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఇప్పటికైనా గవర్నర్ జోక్యం చేసుకుని తప్పుడు కేసులుఎత్తివేయలాని డిమాండ్ చేశారు.

పంట సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గుత్తి డివిజన్ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు రైతులకు పంట సాగుపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రైతులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల అనుగుణంగా పంటల సాగు విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల రైతులు ఏ రకం విత్తనాలు విత్తు కోవాలో సూచించారు. అలాగే అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల లభ్యతపై ఆరా తీశారు. కౌలు రైతులకు కౌలు అర్హత కార్డులు పంట రుణాలు ఇప్పించేందుకు చర్యలు చేపడతామన్నారు.కొత్తగా వచ్చిన పంట నమోదు యాప్ ద్వారా ప్రస్తుతం సాగవుతున్న పంటల వివరాలపై అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు కోమల, పవన్, రైతులు పాల్గొన్నారు.

డీజిల్ పంపు స్థలాన్ని పరిశీలించిన జె.సి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం వద్దనున్న సర్వేనెంబర్ 114-2లోని 25 సెంట్ల భూమిలో ఎన్ హెచ్ 544- డి కు సంబంధించిన పనుల నిమిత్తం ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో డీజిల్ పంపును తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అనువైన సదరు భూమిని జాయింట్ కలెక్టర్ చేతన్ గార్గ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.కాలుష్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసిల్దార్ రమాదేవి, డిప్యూటీ తాహసిల్దార్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, ఆగస్టు 2023

తెగులు నివారణకు మేలైన యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో దాదాపు 770హెక్టార్ల విస్తీర్ణంలో దానిమ్మ సాగులో ఉందని, ఇటీవల కురిసిన వర్షాలకు బ్యాక్టీరియా తెగులు వ్యాపించడంతో, ప్రస్తుతం పూతదశ నుండి పిండి దశలో ఉన్న తోటల్లో బ్యాక్టీరియా తెగుల నివారణ యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన శాఖ అధికారిని అమరేశ్వరి తెలిపారు. వారు మాట్లాడుతూ తెగులు నివారణ ఉపాయాలలో భాగంగా బ్యాక్టీరియా తెగులు సోకిన కాయలను ఎప్పటికప్పుడు తొలగించి, తోట బయట కాల్చివేయాలన్నారు. రోగం సోకిన కొమ్మలను రెండు ఇంచులు కిందకు కత్తిరించి కాల్చివేయాలని, తదుపరి ఒకశాతం బోర్డో మిశ్రమం పిచికారి చేయాలని తెలిపారు. 15 రోజుల తర్వాత రెండవసారి కూడా పిచికారి చేయాలని, గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు తెగులు వ్యాప్తి జరగకుండా జీవ సిలేంద్ర నాశిని, సుడోమోనాస్ 5మిల్లీలీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. డ్రిప్పు ద్వారా నీరు రోజు విడిచి రోజు గంటన్నరకు మించి ఇవ్వరాదని, నత్రజని సంబంధిత ఎరువుల వాడకమును తగ్గించి, వేపచెక్క, కానుగ చెక్క వంటివి చెట్టుకు 2 కిలోలు చొప్పున వేయాలన్నారు. పై విధంగా రైతులు తెగుల నివారణలో చేయడం వలన రైతులు నష్టపోయే అవకాశం ఉండదని తెలిపారు. రైతులందరూ పై నివారణను చక్కగా అమలుపరిచి, అధిక దిగుబడులు తేవాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా సీజనల్ వ్యాధులు రాకుండా, ప్రజలందరికీ విధిగా అవగాహన కల్పించి, పట్టణ ఆరోగ్యముకు కృషి చేయాలని జిల్లా మలేరి యా ఆఫీసర్ కుళ్లాయప్ప నాయక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లకు, మేస్త్రీలకు, ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు, వార్డు సచివాలయ కార్యదర్శులకు, అర్బన్ హెల్త్ డాక్టర్లకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. కుల్లాయప్ప నాయక్, బండి శేషన్నలు మాట్లా డుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నం దున డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల పట్ల నివారణ పద్ధతులను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. దోమల నియం త్రణ పట్ల ప్రజలను తప్పనిసరిగా అప్రమత్తం చేయాలని, పరి సరాలు పరిశుభ్రతంగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు వచ్చే లక్షణాలు, తదుపరి వాటిని ఏ విధంగా నియంత్రించాలన్న పద్ధతులను కూడా వివరించడం జరిగిం దన్నారు. పారిశుధ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. తదుపరి పట్టణం లోని ప్రతి వార్డులలో కూడా ప్యాకింగ్ ను తప్పని సరిగా చేయాలని తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చినచో వెంటనే స్పందించే విధం గా, అధికారులు, సిబ్బంది తమ విధులను సేవా భావంతో నిర్వర్తించాలని తెలిపారు.పట్టణ ఆరోగ్యం పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలలో పూర్తి దశలో అవగాహనకల్పించినప్పుడే విజయవంతం అవుతుందని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయ రాం నాయక్, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు మహబూబ్ బాషా, శ్యామ్సున్, కేశవ, మున్సిపల్ మేస్త్రీలు నాగరాజు, ఆంజనేయులు, నరసింహులు, పార్థసారథి, పట్టణ అర్బన్ హెల్త్ డాక్టర్లు జగదీష్, శ్రావణి, సురేష్ నాయక్, గౌతమి, చంద్రిక, ప్రియాంక,శ్వేత, ఏఎన్ఎం లు ఆశావర్కర్లు,సచివాలయకార్యదర్శులు, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందవేత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని 29వ వార్డు డిఎల్ఆర్ కాలనీలో నివాసమున్న ప్రభాకర్ భార్య గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఉండేది. ఈ సమాచారాన్ని అందుకున్న 29వ వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత, వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డిలు, శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి, ప్రభాకర్ భార్యను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. తమవంతుగా వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా వారికి అందజేశారు. తదుపరి బాధితులు బాలిరెడ్డికి, కౌన్సిలర్ సుజాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ మా వార్డులో ప్రభాకర్కు మంచి పేరు ఉందని, అటువంటి కుటుంబానికి అనారోగ్యం సోకడం బాధాకం మని, అందుకే మానవతా దృక్పథంతో తాను ఈ నగదు సహాయమును అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ : పెను కొండ మండల వ్యవసాయ సలహా మండలి సమావేశము శుక్రవారం వ్యవసాయ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు అవుటాల రమణారెడ్డి, ఏ డి ఏ స్వయంప్రభ ఏవో శంకర్ నాయక్ మండల అగ్రి చైర్మన్ కొండలరాయుడు రెవిన్యూ పట్టు పరిశ్రమ శాఖ పశుసంవర్ధక శాఖ అధికారులు మండల ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు. పెనుకొండ నియోజకవర్గం అగ్రి ల్యాబ్ సందర్శించడం అయినది, వారి సందర్భంగా మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు సకాలంలో రానందున ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులతో వేయించాలని, అలాగే రైతు లాభసాటిగా ఉండాలంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే వంటలను వేయించాలని సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను మళ్లించాలని కోరారు. మన ప్రాంతానికి అవసంమైనటువంటి సెరికల్చర్ పంటలు ఉద్యానవన పంటలు ఎక్కువగా సాగు చేయించడానికి రైతులకు అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ల్యాబ్ ఏవోలు ఏఈఓలు పాల్గొన్నారు.

పట్టుచీరలతో పెద్దమ్మ అమ్మవారు అలంకరణ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సాలే వీధిలో గల పెద్దమ్మ దేవాలయంలో అధిక శ్రావణమాసం పురస్కరించుకొని, శుక్రవారం రోజున పెద్దమ్మ తల్లిని 30పట్టుచీరలతో అలంకరించి, అర్చకులు వెంకటేష్ శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించారు.బుగ్గ వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు లలిత సహస్రనామ పారాయణం కూడా చేశారు. అర్చకులు వెంకటేష్ శర్మ మాట్లా డుతూ అధిక శ్రావణమాసమును పురస్కరించుకొని సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు అధిక దిగుబడులు రావాలని, పట్టణ ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని తలంపుతో ఈ అలంకరణ చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : పంటలు సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. మండల పరిధిలోని కో డపగానిపల్లె ఆర్బికేలో పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండలంలోని ఆర్బికే సిబ్బంది, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా వారికి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను పంటలు సాగు చేసే రైతులు తగిన మోతాదులో వేసుకోవాలన్నారు. పంటలకు వచ్చే తెగుళ్ళకు వ్యవసాయ శాఖ అధికారులతో సలహాలు తీసుకొని క్రిమి సంహార మందులను వాడాలన్నారు. తగిన మోతాదులో పంటలకు వేసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం పొలాల్లోకి వెళ్లి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, ఎంపీటీసీ వరలక్ష్మి, రాఘువేందర్ రెడ్డి, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు గురి చేసిన ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష,5 వేల జరిమానా

విశాలాంధ్ర-గోరంట్ల : మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు గురిచేసిన కేసు నందు ముద్దాయికి 20 సం, జైలు శిక్ష, మరియు5 వేల రూపాయల జరిమాన విధించినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు, అనంతపురము ఫోక్సో కోర్ట్ జడ్జి విధించినట్లు తెలిపారు, గోరంట్ల పట్టణం లోని చౌడేశ్వరి కాలనీలో నివాసమున్న మైనర్ బాలికపై గోరంట్ల చౌడేశ్వరి కాలనీ నివాసి అయిన పూజారి ఈశ్వరయ్య, వయసు (43) తండ్రి చౌడి శెట్టి, అను అతను 8-8-20219 వతేదీన ఉదయం సుమారు 8.30 మైనర్ బాలిక ఇంటిలో ఎవరు లేని సమయములో మైనర్ బాలికపై లైంగిక దాడి చేసినాడని, పిర్యాది ఇచ్చిన పిర్యాదు మెరకు గోరంట్ల పోలిసు స్టేషన్ లో మేరకు జే. జయ నాయక్ కేసు నమోదు చేసి, తదుపరి ధర్మవరం డిఎస్పీ రామకాంత్ దర్యాప్తు చేసి, ముద్దాయిని అరెస్టు చేసి చార్జ్ షీట్ దాఖలు చేయగా.తదుపరి పై కేసు కోర్టులో విచారణ అనంతరం మైనర్ బాలిక లైంగిక దాడిచేసి నందులకు అనంతపురం ఫోక్సో కోర్ట్ జడ్జి ముద్దాయి అయిన పూజారి ఈశ్వరయ్యకు 20 సం జైలు శిక్ష మరియు 5000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.

నిధులు లేక గ్రామపంచాయతీలో సమస్యలు తీర్చలేక పోతున్నాం

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం అధ్యక్షతన ఎంపీడీవో వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మండల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల వ్యాప్తంగా సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు కేవలం సచివాలయంలో బయోమెట్రిక్ వేసి గ్రామాలలేకి వెళ్లడం లేదని, పలువురు అనారోగ్యాల పాలవుతున్న మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో ఆశ్రయిస్తున్నారని సభా దృష్టికి తీసుకువెళ్లారు. మండల పరిధిలోని భూసాయగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేవు నీటి వసతిలేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక సర్పంచ్ తెలియజేశారు. గుడిపల్లి గ్రామ సచివాలయానికి లైన్ మెన్, ఎనర్జీ అసిస్టెంట్ లేదని నాలుగు సమావేశాలు నుండి ఏఈ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కనీసం ఎనర్జీ అసిస్టెంట్ ను ఏర్పాటు చేయాలని సర్పంచ్ తెలిపారు. పంచాయతీలో సమస్యలు ఏర్పడినప్పుడు అధికారులకు ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని బ్రహ్మ సముద్రం సర్పంచ్ పరందామ తెలిపారు. పంచాయతీలో వర్షాలు లేక నీటి బోర్లు పనిచేయడం లేదని, మురుగునీటి కాలువలు, రోడ్లు, కనీస వసతులు తీర్చడానికి పంచాయతీలలో చిల్లి గవ్వ కూడా లేకుండా పోయిందని, గతంలో వచ్చిన 15వ ఆర్థిక సంఘ నిధులు మొత్తం డబ్బును కరెంట్ బిల్లులకే సరి చేశారని, పంచాయతీలలో కనీస వసతులు తీర్చడానికి మండల పరిషత్, జిల్లా పరిషత్తుల నుండి గ్రాంట్లు కేటాయించాలని సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. జడ్పిటిసి డిసి అశోక్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుండి మనకు ఎటువంటి గ్రాంట్ లు కేటాయించలేదని త్వరలో జరిగే జిల్లా పరిషత్ సమావేశాల్లో ఈ విషయాన్ని జిల్లా పరిషత్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎంపీపీ గంగమ్మ వెంకటరత్న మాట్లాడుతూ పంచాయతీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తామని, మనకు అందుబాటులో ఉన్న నిధులను ఉపయోగించి గ్రామాల్లో నీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ నక్కలగుట్టలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు అనధికారికంగా కబ్జా చేసి ప్లాట్లు వేసి అమ్మేస్తున్నారని వీరిని అడ్డుకొని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని తాసిల్దార్ సురేష్ కుమార్ కు తెలియజేశారు. సమావేశంలో ప్రజా సమస్యలతో సర్పంచులు, అధికారులు, పాలకవర్గం విమర్శలతో సమావేశం రసా బసగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయ నాయక్, మండల వ్యవసాయ అధికారి కవిత రాణి, యు ఓ ఆర్ డి నాగరాజు రావ్, హౌసింగ్ ఏఈ నారాయణరెడ్డి, సర్పంచులు గంగాదేవి నరసింహారెడ్డి, గిరిజమ్మ నాగరాజు రావ్, పరంధామ, రామాంజనేయులు, సోమశేఖర్, అంజి నాయక్, కిష్టప్ప, ఎంపీటీసీలు పూజారి ఈశ్వరయ్య, నాగప్ప, నందిని, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ధర్మవరం బ్రాంచ్ అధికారుల సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ దిశగా" అనే అంశంపై అవగాహన సదస్సును సెబ్ సీఐ. లక్ష్మీ దుర్గయ్య నిర్వహించారు. అనంతరం లక్ష్మీ దుర్గయ్య మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వలన వచ్చే ఇబ్బందులను, జబ్బులను, వాటి ద్వారా సంభవించే ప్రమాదాలను గూర్చి విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించారు. డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ సమాచారం సలహాలు, ఫిర్యాదుల కొరకు సెబ్ టోల్ ఫ్రీ నెంబర్ 14500కు సంప్రదించవచ్చునని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అంతేకాకుండా బానిస కావద్దని వారు తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిశేషయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరున్నర అడుగుల లక్ష్మీనారాయణ గంధం అలంకరణలో పూజ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తేరు బజారులో గల ఆర్యవైశ్య కొత్త సత్రంలో, శుక్రవారం అధిక శ్రావణమాసం సందర్భంగా వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో ఆరున్నర అడుగుల లక్ష్మీ నారాయణ విగ్రహం గంధంతో అలంకరించి, ప్రత్యేక పూజలను అర్చకులు చంద్రశేఖర్ శర్మ, నారాయణమూర్తి నిర్వహించారు. నూరు మంది ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా దీపలక్ష్మి పూజ, లక్ష్మీనారాయణ పూజ, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తాదులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రత్యేక పూజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అంగరంగ వైభవంగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహించారు. అధ్యక్షులు పోలమడ రూపారాగిని మాట్లాడుతూ అధిక శ్రావణమాసం సందర్భంగా ప్రజలందరూ సుఖశాం తులతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిచి, రైతులకు అధిక దిగుబడి ఇవ్వాలన్న తలంపుతో మా వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కుటుంబంలో ఉన్న సమస్యలన్నీ కూడా పరిష్కరిం చబడి, మనశ్శాంతిని ప్రసాదించాలన్న తలంపుతో కూడా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి మహిళా మండలి కార్యదర్శి కాకుమాని కళ్యాణి, కోశాధికారి మంజు సంయుక్త, ఉపాధ్యక్షులు తబ్బుల వాణి, సహకార దర్శులు శోభ, ప్రశాంతి, వాసవి మహిళా మండలి కమిటీ సభ్యులతో పాటు ఆర్యవైశ్య సంఘము, వాటి అనుబంధ సంస్థలు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

హంద్రీనీవా కాలువ పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం రామగిరి మండలం పోలేపల్లి చెరువుకు హంద్రీనీవా కాలవ ద్వారా నీరు రావడానికి ఉన్న అవకాశాలను హంద్రీనీవా కాలువ, ఏఈ శ్రీ హరి కుమార్, ఏపీ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ,గౌరవ అధ్యక్షులు బి మహదేవ్ ,రామగిరి మండల రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్యాలప్ప, రైతులతో ఎఇ మాట్లాడుతూ గతంలో అనేక సంవత్సరాలుగా పోలేపల్లి చెరువుకు హంద్రీనీవా కాలవ ద్వారా నీరు నింపుతున్నమని, కొన్ని అని వార్య కారణాల వలన పోయిన సంవత్సరం పోలేపల్లి చెరువుకు నీరు రాకపోవడం,బాధాకరమని, ఇప్పుడు కాలవ ద్వారా నీరు చెరువుకు వచ్చేలా పై అధికారులతో చర్చలు జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా మేము చర్యలు చేపడతామని ఏపీ రైతు సంఘం జిల్లా బృందానికి, గ్రామ రైతులకు ఆయన హామీ ఇవ్వడం జరిగినది. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ, గౌరవాధ్యక్షులు మహదేవ్ మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగే విధంగా అధికారులు, అధికార పార్టీ నాయకులు చొరవ చూపాలని, వారు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగినది, జిల్లాలోని ప్రతి చెరువుకు హంద్రినివాకాలువ నుంచి పిల్ల కాలువల ద్వారా నీటిని నింపాలని చెరువులలో నీరు లేకపోవడంతో నీటి జలాలు సమృద్ధి లేకపోవడంతో బోర్లు ఎండిపోవడంతో రైతులు పెట్టిన పంటలు చేతికి రాకపోవడంతో అనేక మంది రైతులు అప్పులు పాలు కావడంతో పాటు ,విధి లేని పరిస్థితులలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కావున ఇప్పటికైనా ప్రభుత్వాలు,అధికారులు స్పందించాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది. జిల్లాలోని ప్రతి చెరువుకు నీరు నింపేంతవరకు, రైతులకు న్యాయం జరిగేంత వరకు రైతులను కలుపుకొని రైతుల కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగినది. గ్రామ పెద్దలు,గ్రామరైతులు,సూరి, ప్రభాకర్, ఈశ్వరయ్య, మారెప్ప, సదాశివరెడ్డి, చంద్రాయుడు, పాల్గొన్నారు.

విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య అవగాహన

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల కేంద్రంలోనిస్థానిక పి వి యస్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక డాక్టర్ నారాయణ స్వామి పర్యవేక్షణలో వైద్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యల మీద విద్యార్థులకు పలు సూచనలను చేయడం జరిగింది. ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను పెంచు కోవాలని, జంక్ ఫుడ్కు దూరంగా ఉండాలని, చిన్న వయసు నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను కాలుష్యానికి దూరంగా ఉండేలా చూసుకోవాలని డాక్టర్విద్యార్థులకు సూచించడం జరిగింది. పీవీఎస్ స్కూల్ చైర్మన్ పా లెపు నాయుడు సిబ్బంది పాలొగొన్నారు.

శారీరిక ధృడతమే పెరేడ్ డ్రిల్

విశాలాంధ్ర-ధర్మవరం : పోలీస్ శాఖలో పెరేడ్ డ్రిల్ అనేది శారీరక దృఢత్వం కొరకు నిర్వహించడం జరుగుతుందని వన్టౌన్ సీఐ. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో వన్ టౌన్ సిబ్బందిచే పెరేడ్ డ్రిల్ ను పోలీస్ శిక్షణ కార్యక్రమ పద్ధతిలో నిర్వహించడం జరిగిందన్నారు. డీఐజీ, ఎస్పీ,డిఎస్పి ఆదేశాల మేరకు ఇక నుంచి ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ పెరేడ్ డ్రిల్ వల్ల పోలీసులు క్రమశిక్షణ తో ఉంటూ, మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని తెలిపారు. అంతేకాకుండా అనారోగ్యం పాలు కాకుండా ఈ డ్రిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : కులమత రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, దీన్ని గుర్తించి అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారంపుట్టపర్తి కలెక్టరేట్లోనే స్పందన సమావేశం మందిరంలోకదిరిశాసనసభ నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, కదిరి శాసనసభ్యులు సిద్ధారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రమణారెడ్డి, ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ మరియుపెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, మున్సిపాలిటీ చైర్మన్ ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులునియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆ శాఖల డిఈలు, ఏఈ, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరామ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్న పథకాల ద్వారా అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. సంక్షేమం. అభివృద్ధి ఎంత ముఖ్యమో అవినీతి రహిత పాలన కూడా అంతే ముఖ్యమన్నారు.నియోజకవర్గాన్ని ఏ రకంగా అభివృద్ధి చేశాము, మరింత అభివృద్ధి చేసేందుకు ఏమేం చేయాలి అనేదానిపై సమీక్ష నిర్వహించగా, పలు సమస్యల అధికారుల దృష్టికి రావడం జరిగిందని, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే తాపత్రయపడు తున్నారని, అభివృద్ధి కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన సహకారాన్ని అందించాలన్నారు. ఎమ్మెల్యేకి తోడుగా ఉండి సమస్యలు అన్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.కలెక్టర్ .మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కదిరి బైపాస్ రోడ్డు కు సంబంధి ంచిన భూ సేకరణ పై కదిరి ఆర్డీవో, మరియు సంబంధిత తాహసిల్దారు సమగ్ర పరివేక్షణ జరిపి నివేదికలు జిల్లా సంయుక్త కలెక్టర్కి అందజేయాలని తెలిపారు. ప్రభుత్వానికి అవార్డు కొరకు ప్రతి పాదనలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో భూమి లేని నిరుపేదలను 2740 గుర్తించి, 3855 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి అసైన్మెంట్ కమిటీ ఆమోదం తెలిపిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు నియోజక వర్గంలో భూ సేకరణ అంశాలపై సమగ్రంగా చర్చించి క్షేత్రస్థాయిలో తిరిగి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో ఇసుక సమస్య ఉన్నదని తెలిపారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు భవన నిర్మాణాలు పూర్తి దశలో ఉన్నాయని వాటికి రావలసిన బిల్లులు సంబంధిత అధికారులు అప్లోడ్ చేయలేదని బిల్లులు మంజూరు చేయవలసిందిగా తెలిపారు. నియోజకవర్గంలో నూతన 33/11 విద్యుత్ కెవి సబ్ స్టేషన్ నిర్మించాలని తలుపుల మండలం ఒకటి. బి కొత్తపల్లి2, గుండ్ల వారి పల్లి మూడు తెలిపారు. యుఎల్బి, యుడిఎ శాంక్షన్ అయిన గృహాలను 4798 గృహాలను మంజూరు చేయాలని తెలిపారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలవ ద్వారా గాండ్ల పెంట నందు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 49 కోట్ల రూపాయలతో అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ జరిగిందని తెలిపారు, త్వరలో జీవోవచ్చేవిధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ విజయ్కుమార్,హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఆర్డీఏ పిడి నరసయ్య, డ్వామాపిడిరామాంజనేయులు, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్ భాష, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, సివిల్ సప్లై అధికారి. హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, డిఎస్ఓ వంశీకృష్ణ, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ మురళి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆ శాఖల డిఈలు, ఏఈ, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

ఆసుపత్రికి ఆక్సిజన్ ఆటో ఎక్స్రో మీటర్లు అందజేత

విశాలాంధ్ర-పెనుకొండ : ప్రభుత్వ ఆసుపత్రికి శుక్రవారం (క్యాప్) కొరియన్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ వారు ప్రభుత్వ ఆసుపత్రికి దాదాపుగా 4 లక్షల విలువ చేసే ఆక్సిజన్ ఆటో మీటర్లను బూస్ట్ పదార్థాలను ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లు సమక్షంలో హాస్పిటల్ కమిటీ మెంబర్ కొండలరాయుడు ఆధ్వర్యంలో కొరియన్ బృందం అందజేశారు. కొరియన్ బృందం ఆంధ్ర ప్రదేశ్ లో ఒక అసోసియేషన్ గా ఏర్పడి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు మిస్టర్ జోంగ్ వారిని మిత్ర బృందం 15 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ శివకుమార్ స్వామి మరియు బాబా బుడెన్ సమక్షంలో అందజేశారు. ఈ ఆక్సిజన్ ఎక్స్ ఓ మీటర్లు చిన్నపిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని వీటిని ఇవ్వడం వలన ఆసుపత్రికి వచ్చే పిల్లలు పెద్దలకు ఆక్సిజన్ అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్లు తెలిపారు. కొండలరాయుడు మాట్లాడుతూ కొరియన్ బృందానికి మరింత సేవా కార్యక్రమాలు చేసే విధంగా ప్రభుత్వ ఆసుపత్రికి ఇంకా కొంత మెటీరియల్ అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.